మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 53 శుక్రవారం 25 - 07 - 2025 పేజీలు: 8 వెల: 4


## "లక్ష్య"..సాధకురాలు



4లో..



## మరిన్ని నూతన పరిశ్రమలకు
# కేబినెట్ ఆమోదం



- ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం
- ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం
- లక్షమందికి ఉద్యోగాలు వస్తాయి
- ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలి

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ(గురువారం జులై24) ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి మరీ గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు 2లో..



## ఆకలి కాటుకు
# 10మంది మృతి

మన గళం డెస్క్ : ఇజ్రాయిల్ విచక్షణారహితంగా జరుపుతున్న దాడులతో, నిత్యావసరాలపై విధించిన ఆంక్షలతో కుదేలైన గాజాలో గత 24గంటల్లో ఆకలిదప్పులతో అలమటిస్తూ 10మంది పాలస్తీనియన్లు మరణించారు. దీంతో కృత్రిమంగా కల్పించిన కరువు కాటకాల బారిన పడి మరణించినవారి సంఖ్య 111కి పెరిగింది. వీరిలో 80మంది వరకు అభం శుభం తెలియని చిన్నారులే వున్నారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. కాగా బుధవారం ఉదయం నుండి దాడుల్లో మృతి చెందిన వారి సంఖ్య 41కి పెరిగింది. కరువువాతన పడి మరణించేవారి సంఖ్య గాజావ్యాప్తంగా పెరుగుతోందని హెచ్చరిస్తూ 109 సహాయక సంస్థలు, మానవ హక్కుల గ్రూపులు తక్షణమే ఇజ్రాయిల్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ పిలుపిచ్చాయి. తక్షణమే మానవతా సాయంపై ఆంక్ష లన్నింటినీ ఉపసంహరించు కోవాలని కోరాయి. 2 లో..

## పాక్ విమానాలకు గగనతలం
# నిషేధం పొడిగింపు



మన గళం, న్యూఢిల్లీ : పాకిస్థాన్‌కు చెందిన విమానాలు తమ గగనతలాన్ని వినియోగించుకోకుండా విధించిన గడువును భారత్ మరోసారి పొడిగించింది. వచ్చే ఆగస్టు 24 వరకు పాక్ విమానాలు తమ గగనతలాన్ని వినియోగించుకోవడానికి వీల్లేదని నోటమ్ జారీ చేసింది. సెక్యూరిటీ ప్రోటోకాల్స్ కారణంగా గగనతల మూసివేతను పొడిగించామని కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ నిర్ణయం కారణంగా పాక్ విమానాలు , ఆ దేశ సైన్యానికి చెందిన ఫైటర్ జెట్లు, కార్గో విమానాలు, భారత గగనతలాన్ని వినియోగించుకోవడానికి వీలుండదు. పహల్గా ఉగ్రదాడి తరువాత తమ గగనతలాన్ని పాక్ విమానాలు వినియోగించుకోకుండా భారత్ మొదట ఏప్రిల్ 30 న నోటమ్ జారీ చేసింది. ఆ తర్వాత మే 24, జూన్ 24, జులై 24కు దాన్ని పొడిగిస్తూ వస్తోంది. భారత్ చర్యకు ప్రతీకారంగా పాకిస్థాన్ కూడా తమ గగనతలాన్ని మూసివేసింది. వచ్చే నెల 24 వరకు భారత్‌కు చెందిన విమానాలు తమ గగనతలం మీదుగా ప్రయాణించడానికి వీల్లేదని నోటమ్ జారీ చేసింది.

## విజయవాడ, విశాఖలో మెట్రో
# రైలు నిర్మాణం




### - టెండర్లు ఆహ్వానానికి ముహూర్తం ఖరారు

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో రైలు నిర్మాణానికి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. వీటి నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఆ క్రమంలో ప్రభుత్వం శుక్రవారం టెండర్లు పిలవనుంది. రూ.21,616 కోట్లతో విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు టెండర్లను ఆహ్వానించనుంది. అందులో రూ. 10,118 కోట్లతో విజయవాడ, రూ. 11,498 కోట్లతో వైజాగ్ మెట్రోలకు టెండర్లు పిలవనున్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. ఫిఫ్టీ, ఫిఫ్టీ భాగస్వామ్యంతో నిర్మించనున్నారు. వైజాగ్ మెట్రో రైలుకు విఐఎంఎంఆర్డీఏ నుంచి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ. 4,101 కోట్ల నిధులు మళ్లించ నున్నారు. అలాగే విజయవాడ మెట్రోకు సీఆర్డీఏ నుంచి రూ.3,497 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా నిధులు మళ్లించనున్నారు.




## మద్యం స్కామ్ వెనుక ఉన్న కుట్ర
# కోణాలు వెలికి తీయాలి

### జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు

మన గళం, విజయవాడ : గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక దాగి ఉన్న కుట్రలు పూర్తిగా వెలికి తీయాలని కూటమి ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ మద్యం కుంభకోణంపై స్పందించారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)పైనా విమర్శలు గుప్పించారు. సిట్ పద్దతి చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందన్నారు షర్మిల. డిస్టలరీల వద్ద కమీషన్‌లు, బినామీలు, నగదు రవాణా అంశాలతోపాటు వైఎస్ జగన్‌కి నెలకు రూ.60కోట్లు అందేవని మాత్రమే సిట్ అధికారులు చెబుతున్నారన్నారు. దీంతో మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివర విక్రయాల వరకు అవినీతి జరిగిందనేది అర్థమవుతుందని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ 2 లో..



## హిమాచల్‌ప్రదేశ్‌లో
## కొనసాగుతున్న వర్ష బీభత్సం..

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు 77 మంది మృతి చెందగా, 34 మంది గల్లంతయ్యారు. వర్షాల కారణంగా రెండు జాతీయ రహదారులతో పాటు మొత్తం 345 రోడ్లను మూసివేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి శిథిలాలు రోడ్లపై పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.మండి జిల్లాలో 232 రోడ్లను, కుల్లు జిల్లాలో 71 రహదారులను మూసివేసినట్లు రాష్ట్ర ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ (ఎస్ఈఓసీ) అధికారులు వెల్లడించారు. దీనితో పాటు 169 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు దెబ్బతిన్నాయని 2లో..

## దాటవేత ధోరణిలో శ్రవణ్‌రావు సమాధానాలు

మన గళం, విజయవాడ : ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఇవాళ(గురువారం జులై 24) విజయవాడలోని సిట్ ఆఫీస్‌కు తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు శ్రవణ్‌రావు విచారణకు హాజరయ్యారు. లిక్కర్ స్కామ్ కేసులో నిందితులకు దుబాయ్‌లో శ్రవణ్‌రావు ఆశ్రయం ఇచ్చాడని అధికారుల విచారణలో తేలడంతో నోటీసులు ఇచ్చారు. దీంతో ఆయన సిట్ ఆఫీసుకి వచ్చారు. అయితే మూడు గంటలుగా శ్రవణ్‌రావుని సిట్ అధికారులు విచారణ చేస్తున్నారు. దుబాయ్‌లో లిక్కర్ స్కామ్ 2లో..



## చంద్రబాబు, రేవంత్ రెడ్డిపై
# సీపీఐ నారాయణ ఫైర్



మన గళం, హైదరాబాద్ : పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తిని చూసి ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిగ్గుతో తలవంచుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నారాయణమూర్తి 2 లో..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



# ఆకలి కాటుకు 10మంది మృతి

కాగా ఈ ప్రకటనను ఇజ్రాయిల్ తీవ్రంగా విమర్శించింది. ఈ సంస్థలన్నీ హమాస్‌కు ప్రచారం సాగిస్తు న్నాయని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. కాల్పుల విరమణ కోసం చర్చలు జరుగుతున్న కీలక సమయంలో వారు హమాస్ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలను కుంటున్నారని విమర్శించింది. హమాస్ వైఖరిని ప్రచారం చేయడం మానుకోవాలని స్పష్టం చేసింది. మరోవైపు ఇజ్రాయిల్ బలగాలు గాజాపై దాడులు కొనసాగిస్తున్నాయి. గాజాలో పరిస్థితులు దుర్భరంగా మారిన పరిస్థితుల్లో తక్షణమే ఇజ్రాయిల్‌పై చర్యలు తీసుకోవాలని యురోపియన్ యూనియన్ హెచ్చరించింది. ట్నరికా అధ్యక్షుడు ట్రంప్ దూత స్టీవ్ విట్కాఫ్ గాజాలో కాల్పుల విరమణ చర్చల కోసం యూరప్‌కు వెళుతున్నారు.



# హిమాచల్‌ప్రదేశ్‌లో కొనసాగుతున్న వర్ష బీభత్సం..



అధికారులు పేర్కొన్నారు. మరోవైపు శిమ్లాలోని కసుంప్టి ప్రాంతంలో ఒక ప్రాథమిక పాఠశాల గోడ కూలిపోవడంతో ఆ పాఠశాల ప్రమాదకరంగా మారింది. దీంతో అక్కడి 65 మంది విద్యార్థులను సమీపంలోని కమ్యూనిటీ సెంటర్‌కు తరలించారు. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఈ వర్షాల కారణంగా రాష్ట్రంలో 42 ఆకస్మిక వరదలు సంభవించాయి, అలాగే 26 చోట్ల కొండచరియలు విరిగిపడినట్లు అధికారులు తెలిపారు. దీని ఫలితంగా దాదాపు రూ.1,362 కోట్ల నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేస్తున్నారు. జూన్ 1 నుంచి ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 285.2 మిమీ కాగా, 14 శాతం అధికంగా 324.2 మిమీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

# దాటవేత ధోరణిలో శ్రవణ్‌రావు సమాధానాలు

నిందితులకు రెండు నెలల పాటు శ్రవణ్‌రావు ఫ్లాట్‌లో ఉన్నట్లు గుర్తించారు సిట్ అధికారులు. ఇప్పుడు ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు ఆశ్రయం ఇవ్వడంపై శ్రవణ్‌రావుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సిట్ అధికారుల విచారణలో శ్రవణ్‌రావు నుంచి కీలక సమాచారం రాబట్టేందుకు యత్నిస్తున్నారు. లిక్కర్ స్కాం కేసులో కీలక నిందితులకు దుబాయ్‌లో శ్రవణ్‌రావు ఆశ్రయం కల్పించినట్లు సిట్ అధికారులు గుర్తించారు. కిరణ్ కుమార్‌రెడ్డి, సైఫ్, అహ్మద్, వరుణ్ కుమార్, శివకుమార్, సైమన్, ప్రసన్, ప్రద్యుమ్నా, అవినాష్ రెడ్డి, అనిరుద్‌రెడ్డిలు ఎలా పరిచయం అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు సిట్ అధికారులు. ఓ స్నేహితుడి ద్వారా పరిచయమని తెలిపారు శ్రవణ్‌రావు. ఆశ్రయం ఎందుకు కల్పించారని శ్రవణ్‌రావుని ప్రశ్నించారు సిట్ అధికారులు. అయితే ఈ విషయంలో మౌనంగా ఉండిపోయారు శ్రవణ్‌రావు. లిక్కర్ కేసులో వాళ్లు నిందితులు తెలుసా అంటూ శ్రవణ్‌రావుని నిలదీశారు. అయితే ఈ విషయం తనకు తెలియదని శ్రవణ్‌రావు బదులు ఇచ్చాడు. ఈ కేసులో కీలక నిందితులని తెలిసినా ఆశ్రయం ఇచ్చారా అంటూ మరోసారి ప్రశ్నించారు సిట్ అధికారులు. ఎవరి కోసం, ఎందుకోసం ఈ ఆశ్రయం కల్పించారని ప్రశ్నల వర్షం కురిపించారు. సిట్ ప్రశ్నలకు శ్రవణ్‌రావు సమాధానాలు దాటవేసే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

**– శ్రవణ్‌రావు విచారణలో ట్విస్ట్**

అయితే, శ్రవణ్‌రావు సిట్ విచారణలో ట్విస్ట్ నెలకొంది. శ్రవణ్‌రావు సాక్షి మాత్రమేనా?నిందితుడా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిందితులకు దుబాయ్‌లో ఉద్దేశపూర్వకంగా ఆశ్రయం కల్పించాడా? ఉద్దేశపూర్వకంగా కల్పిస్తే ఈ కేసులో నిందితుడిగా చేరుస్తారా? అనే సందేహాలు వస్తున్నాయి. లిక్కర్ స్కాం నిందితులకు శ్రవణ్‌రావు ఎందుకు ఆశ్రయం కల్పించారు. ఎవరి మెప్పుకోసం నిందితులకు ఆశ్రయం కల్పించారని ప్రశ్నించారు సిట్ అధికారులు. తనకు ఏమి తెలియదు...లిక్కర్ స్కాం కేసులో నిందితులని తెలియదని సిట్ ముందు శ్రవణ్‌రావు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ కేసు నుంచి శ్రవణ్‌రావు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారా..? ఫైనల్‌గా సిట్ అధికారులు ఏమి నిర్ధారిస్తారు. శ్రవణ్‌రావు లిక్కర్ స్కాం కేసులో సాక్షినా?....నిందితుడా?. ఇప్పటికే తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా శ్రవణ్‌రావు ఉన్న విషయం తెలిసిందే.



# మరిన్ని నూతన పరిశ్రమలకు కేబినెట్ ఆమోదం

మార్గనిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని.. దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తో సంబంధాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మన చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేసిందని గుర్తు చేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు.

గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సీఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఏపీపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం



గుర్తుచేశారు.

2024 నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది. కాగా, అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏకసభ్య కమిషన్. తిరుపతిలో భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే తిరుపతిలో స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇలా ఎన్ని రోజులు క్రమబద్ధీకరణ చేసుకుంటూ వెళ్తామని కేబినెట్‌లో వ్యాఖ్యానించారు మంత్రి నాదెండ్ల మనోహర్. అందువల్లే మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుందామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# మద్యం స్కామ్ వెనుక ఉన్న కుట్ర కోణాలు వెలికి తీయాలి

యుగంలో సైతం కేవలం నగదు రూపంలో మద్యం విక్రయాలు జరిపారని చెప్పారు. కేవలం బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్లను నిలిపి వేశారని షర్మిల ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నాటి ప్రభుత్వం చేసిన ఆర్థిక నేరంగా ఈ మద్యం విక్రయాలను ఆమె అభివర్ణించారు. రూ.3,500కోట్ల మద్యం కుంభకోణం ఒక్కటే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలనే క్యాష్ పరంగా ఈ విక్రయాలు జరిపారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తిగా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. చివరకు నాన్ డ్యూటీ పేమెంట్లు మొత్తం బ్లాక్‌లోనే జరిగాయని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబును ఈ సందర్భంగా షర్మిల డిమాండ్ చేశారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో బ్రాండ్ లిక్కర్లను నిలిపివేసి చీప్ లిక్కర్ తయారీని ఎందుకు ప్రోత్సహించారని వైసీపీ అగ్రనేతను వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ముప్పై లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయని.. మరో ముప్పై వేల మందికి పైగా చీప్ లిక్కర్ కారణంగా చనిపోయారని



చెప్పారు. కోట్లాది మంది ప్రజలు ఏదో ఒక రూపంలో అనారోగ్యం బారిన పడ్డారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై దృష్టి పెట్టాలని సిట్‌తోపాటు సీఎం చంద్రబాబుకు సూచించారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలన్నారు. డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉందన్నారు. వీటన్నింటికి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని ఈ విలేకర్ల సమావేశంలో నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ఎందుకు అమలు చేశారో ప్రజలకు చెప్పాలని తన అన్న, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సూచించారు. నాసి రకం బ్రాండ్‌లకు ఎందుకు అనుమతి ఇచ్చారో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే ఈ మద్యం వ్యవహారంలో తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే వైఎస్ జగన్ తరచూ చెబుతున్నారని చెప్పారు.

రుషికొండను ఎందుకు తవ్వారో కూడా ఇంతవరకు వైఎస్ జగన్ సమాధానం చెప్పలేదన్నారు. వివేకా హత్యలో సాక్షి పత్రిక హార్ట్ ఎటాక్ అని ఎందుకు చెప్పిందో తెలియలేదన్నారు. జగన్ అసలు అంశాలను మరుగున పెట్టి.. మభ్యపెట్టి మాట్లాడటంలో దిట్ట అని వైఎస్ షర్మిల తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎవరికీ బి టీమ్ కాదన్నారు. ప్రధాని మోదీకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంకా దత్త పుత్రుడుగానే ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. వైఎస్ఆర్ వ్యతిరేకించిన బీజేపీకి వైఎస్ జగన్ ఊడిగం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులను అదానీకి వైఎస్ జగన్ అడ్డగోలుగా కట్టబెట్టారని గుర్తు చేశారు. బీజేపీకి వైఎస్ జగన్ ఎప్పటికీ దత్త పుత్రుడేనని వైఎస్ షర్మిల కుండబద్దలు కొట్టారు.

# చంద్రబాబు, రేవంత్ రెడ్డిపై సీపీఐ నారాయణ ఫైర్

'యూనివర్సిటీ' అనే సినిమా తీశాడు. అందులో ప్రశ్నాపత్రాల లీకేజి గురించి లక్షలాది మంది విద్యార్థులు ఎలా ప్రభావితం అవుతారు, ఎంత బాధపడతారు అనేది చూపించారు. ఒక సందేశాత్మక కోణంలో ఆ చిత్రాన్ని తీశారు. ఆ సినిమా ప్రివ్యూ చూశాను. నాకే ప్రభుత్వ సహాయం అక్కర్లేదని నారాయణమూర్తి అంటున్నాడు. అలాంటి నారాయణమూర్తిని చూసి సిగ్గుతెచ్చుకోవాలి. కోట్ల రూపాయలతో సినిమాలు తీసేవాళ్లకు మీరు రాయితీలు ఇస్తారా? ఏపీ ముఖ్యమంత్రి కానీ, తెలంగాణ ముఖ్యమంత్రి కానీ... పవన్ కల్యాణ్ సినిమాకు, పుష్ప సినిమాకు, బాహుబలి సినిమాకు... ఇలాంటి వాటికి రాయితీ ఇవ్వడం ఏంటి? టికెట్ రేట్లు పెంచుకోమనడం, బ్లాక్ లో అమ్ముకోమనడం ఏంటి? ఇది దివాలాకోరు రాజకీయం తప్ప ఇంకోటి కాదు. ఇటువంటి పనులను ప్రజలు అసహ్యించుకుంటారు. ఈ సినిమాల్లో ఏవైనా సందేశం ఇచ్చారా? అటు, సందేశాత్మక చిత్రాలకేమో మీరు సాయం చేయడంలేదు... ఎర్రచందనం అమ్ముకోండి, బ్లాక్ మనీ చేసుకోండి, క్రైమ్ చేసుకోండి, కొట్టుకోండి, చంపుకోండి అంటూ హింసాత్మకంగా సాగే సినిమాలకు మీరు రాయితీలు ఇస్తున్నారు సమాజానికి ఉపయోగపడే సినిమాలకు మాత్రం మీరు రాయితీలు ఇవ్వడంలేదు... ఇంతకంటే దివాలాకోరు రాజకీయం ఉంటుందా?" అని



దుయ్యబట్టారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు స్థిరంగా.. రెండుగేట్ల ఎత్తి సాగర్‌కు నీటి విడుదల

మన గళం, శ్రీశైలం : శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతూనే ఉన్నది. రెండు క్రస్ట్ గేట్లను పది అడుగుల మేర ఎత్తి 54,590 క్యూసెక్కుల నీటిని సాగరు విడుదల చేస్తున్నారు. జలాశయానికి గురువారం జూరాల గేట్ల ద్వారా 20,590 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 38,545 క్యూసెక్కులు వస్తున్నది. అలాగే, సుంకేసుల నుంచి 43,790 క్యూసెక్కుల నీరు వస్తుండగా.. గురువారం సాయంత్రానికి 79,899 క్యూసెక్కుల నీరు డ్యామ్‌కు చేరుకుంది. కుడి, ఎడమ జల విద్యుత్తోత్పత్తి కొనసాగుతుండగా.. 66,810 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్ వైపు వెళ్తున్నది. హంద్రీనివా ప్రాజెక్టుకు 1598 క్యూసెక్కులు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 1300 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు 24,166 క్యూసెక్కుల నీటిని విడుదలవుతుంది. ప్రస్తుతం జలాశయం నుంచి 1,42,685 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉందని అధికారులు వివరించారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883.10 అడుగులు ఉన్నది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 205.22 టీఎంసీల నీరు నిల్వ ఉందని



అధికారులు వివరించారు. ప్రస్తుతం వర్షాలు కొనసాగుతుండడంతో ప్రాజెక్టుకు వరద కొసాగే అవకాశాలున్నాయని పేర్కొంటున్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# పీఎంఏజీవై నిధులు గ్రామాల అభివృద్ధికి వినియోగించండి

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన (పీఎంఏజీవై) పథకానికి సంబంధించి మంజూరు అయ్యే నిధులను గ్రామాల అభివృద్ధికి వినియోగించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పీఎంఏజీవై పథకం అమలుపై సంబంధిత అధికారులతో కన్వర్జెన్స్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దళిత జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయడం పీఎంఏజీవై పథకం లక్ష్యం అన్నారు. మొదటి విడతలో ఈ పథకం ద్వారా మూడు గ్రామాలను ఎంపిక చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.. ఓర్వకల్లు మండలంలోని బొద్దువానిపల్లె గ్రామం, ఆదోని మండలంలోని నారనపురం గ్రామ పంచాయతీ, చాగి గ్రామం, ఎమ్మిగనూరు మండలంలోని ఎనిగబాల గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, పనులు పూర్తి చేసిన వాటికి రెండు రోజుల్లోపు యుటిలైజేషన్ సర్టిఫికెట్ ను సమర్పించాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద ఫేజ్ 2 లో 9 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. హొళగుంద మండలం మార్లమాడికి, కర్నూలు మండలం పసుపుల గ్రామ పంచాయతీలోని నూతనపల్లె, పెద్దకడబూరు మండలం మ్యకదోన, ఆస్పరి మండలం నగరూర్, ఓర్వకల్లు మండలంలోని ఉప్పలపాడు, మంత్రాలయం మండలంలోని బూదూర్, గూడూరు మండలంలోని గుడిపాడు, కే.నాగలాపురం గ్రామపంచాయతీ, కురువ నాగలాపురం గ్రామం, నందవరం మండలం






మాచపురం గ్రామాలను ఎంపిక చేసి, ఈ గ్రామాల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో, అంగన్ వాడీ సెంటర్లలో మరమ్మతులు, తాగునీటికి సంబంధించి ఫిల్టర్ బెడ్ సమస్యలు, పంచాయతీరాజ్ కి సంబంధించి అప్రోచ్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, మౌలిక సదుపాయాలు తదితర పనులను ఈ నిధులతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాధిక, జల వనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రా రెడ్డి, ఐసీడీఎస్ పీడీ నిర్మల, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కావలసినంత ఉంది



**– జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య**

మనగళం, కర్నూలు సిటీ : జిల్లాలో కావలసినంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఖరీఫ్ సాధారణ వర్షపాతం 401.1 మి.మీ. కాగా ఈ రోజు వరకు 141.3 మి.మీ వర్షపాతం నమోదైనదన్నారు. ఖరీఫ్ -2025 పంటకాలం యొక్క సాధారణ విస్తీర్ణం 4,22,540 హెక్టార్లన్నారు. జిల్లాలో ప్రత్తి , వేరుశనగ, కంది, మొక్క జొన్న, వరి, మినుము, ఉల్లి మరియు మిరప మొదలైన ప్రధాన పంటలు సాగు చేస్తారు. ఈ రోజు వరకు 2,19,875 హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు సాగు అయ్యిందన్నారు. ఇందులో ప్రధానంగా పత్తి పంట 1,63,792 హెక్టార్లలో సాగు చేయడమైందన్నారు.

23-07-2025 నాటికి జిల్లాలో 1930 మె.ట యూరియా లభ్యతలో ఉన్నదన్నారు. ఇందులో ఏ.పి మార్క్ ఫెడ్ వద్ద 491.4 మెట్రిక్ టన్నులు, 399.67 మెట్రిక్ టన్నులు రైతు సేవా కేంద్రాల వద్ద, 984 మెట్రిక్ టన్నులు రిటైలర్స్ దగ్గర, సహకార సంఘాలు, మార్కెటింగ్ సొసైటీ దగ్గర 54.535 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని తెలిపారు. 2024 -25 సంవత్సరమునకు సంబంధించి జులై మాసము వరకు యూరియా 38,662 మెట్రిక్ టన్నులు సరఫరా కాగా 17,529 మెట్రిక్ టన్నుల వినియోగము జరిగిందన్నారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి ఈరోజు వరకు 18,845 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయవలసి ఉండగా ఇప్పటివరకు పూర్వపు నిలువలతో కలుపుకొని 32,154 మెట్రిక్ టన్నులు సరఫరా చేయబడినదన్నారు. ఇంకనూ 2187.39 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు సరఫరా కావలసియున్నదన్నారు. ఒక హెక్టారు( రెండున్నర ఎకరాలు) పత్తి పంటకు 150 కిలోల నత్రజని అవసరమని, 6 బస్తాల యూరియా పత్తి పంటకు సరిపోతుందన్నారు. కావున రైతులు మోతాదుకు మించి యూరియాను వినియోగించిన ఎడల రసం పీల్చు పురుగుల బెడద అధికమవుతుందన్నారు. దీని ప్రభావము పంట దిగుబడిపై పడుతుందని, మోతాదుకు మించి యూరియా వినియోగించవద్దని జాయింట్ కలెక్టర్ రైతులకు సూచించారు.

# నేరాల నియంత్రణకు గట్టిగా పని చేయాలి

- సాంకేతికతను బాగావినియోగించుకోవాలి
- మాదకద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట వేయాలి
- కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్


మనగళం, కర్నూలు క్రైం: శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, సాంకేతికతను బాగావినియోగించుకోవాలని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ సూచించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి డీఐజీ నిర్వహించారు. పెండింగ్ కేసుల గురించి డీఐజీ ఆరా తీశారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్టాడుతూ కర్నూలు జిల్లాలో ప్రశాంతమైన వాతావరణం ఉందని, పాత కక్షలు తలెత్తకుండా కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. ఓపెన్ డ్రింకింగ్ వంటివి లేకుండా డ్రోన్ కెమెరాలతో నిఘాతో విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీసు అంటనే భద్రత అనే విధంగా ప్రజల మెప్పు పొందాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన బాధితుల సమస్యలను ఓపిగ్గా తెలుసుకుని న్యాయం చేయాలని సూచించారు. అవసరమైన చోట పీడీ యాక్టులు, బైండోవర్లు, రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ చేయాలన్నారు. పోలీసులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుస్టేషన్ లలో సాంకేతికతను వినియోగించి నేరాలను నియంత్రించాలన్నారు. పోలీస్ స్టేషన్ల లలో, పరిధిలలో సీసీ కెమెరాలు బాగా పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్ , ఓపెన్ డ్రింకింగ్, యాంటీ ఈవ్ టీజింగ్ తనిఖీలను డ్రోన్ కెమెరాలతో ఇంకా బాగా చేయాలన్నారు. ప్రాపర్టీ కేసులలో నిందితుల వేలి ముద్రల ను సేకరించి చేధించాలన్నారు. సీసీటీఎన్ ఎస్ లో ఫైల్స్ అప్ లోడ్ , ఈ సమన్స్, ఈ సాక్ష్యా యాప్ ల వంటి టెక్నాలజీని బాగా ఉపయోగించాలన్నారు. అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీతో కలిసి డీఐజీ ప్రశంసా పత్రాలను అందజేశారు. సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, శ్రీనివాసాచారి, ఉపేంద్రబాబు, హేమలత , ఏ ఆర్ డీ ఎస్ పి భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.






# 27న జిల్లా యోగ సంఘం ఎన్నికలు

మనగళం, కర్నూలు సిటీ: ఈనెల 27 వ తేదీన జిల్లా యోగ సంఘం ఎన్నికలను కర్నూలు నగరంలోని కృష్ణ నగర్ లో ఉన్న జిల్లా యోగా సంఘం హాల్ నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం అధ్యక్షుడు డీ లక్ష్మీకాంత్ రెడ్డి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లా యోగా సంఘం గుర్తింపు పొందిన అనుబంధ సంస్థల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. కొత్తగా ఎన్నికైన నూతన కమిటీకి నాలుగు సంవత్సరాల పాటు కాలవ్యవధి ఉంటుందని తెలిపారు.



# స్థాయి సంఘ సభ్యుల ఎన్నికకు ఏడు నామినేషన్లు

మనగళం, కర్నూలు కార్పొరేషన్: కర్నూలు నగరపాలక సంస్థ స్థాయి సంఘ ఎన్నికకు చివరి రోజు గురువారం ఏడు మంది కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. నగరపాలక కార్యాలయంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణకు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. శుక్రవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరగనుంది. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సినియర్ అసిస్టెంట్ జిఎం శ్రీకాంత్ పాల్గొన్నారు. ఇ.నారయణ రెడ్డి -28వ వార్డు కార్పొరేటర్, వై.వెంకటేశ్వర్లు ( 34వ వార్డు), సి.హెచ్. సాంబశివరావు ( 39వ వార్డు), కురుబ మునెమ్మ(43వ వార్డు), షేక్ అహ్మద్(50వ వార్డు), దండు లక్ష్మికాంత రెడ్డి(26వ వార్డు), పి.షాషావలి 1వ వార్డు కార్పొరేటర్ నామినేషన్లు వేశారు



# అంకితభావంతో వైద్య సేవలు అందించాలి



**– ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు**

మనగళం, కర్నూలు సిటీ: రోగులకు అంకితభావంతో వైద్య సేవలు అందజేయాలని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు డాక్టర్లకు సూచించారు. కర్నూలు వైద్య కళాశాల సెమినార్ హాల్ లో గురువారం వివిధ విభాగాల హెచ్ఓడీలతో ఐవిఆర్ఎస్, ఎన్టీఆర్ వైద్య సేవ, ఈ హాస్పటల్ తదితర అంశాలపై సూపరింటిండెంట్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపీ, ఐపి, డిశ్చార్జ్ ఫార్మసీ అన్ని డేటా ఎంట్రీ ప్రాసెస్ ఈ హాస్పిటల్ లో ఇంప్లిమెంటేషన్, మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. వైద్యులు, వైద్య సిబ్బంది పేషంట్స్ కు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ హాస్పిటల్ ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ ను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. క్యాజువల్టికి వచ్చిన పేషెంట్ల పరిస్థితి మేరకు వెంటనే అడ్మిషన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేఎంసీ ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్, ఇన్ ... అవుట్ అటెండెన్స్ కంపల్సరిగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవకు సంబంధించి టార్గెట్ లను అధిగమించి వాటికి అనుగుణంగా సేవలను ఇంప్రూవ్ చేసినందుకు వైద్యులను సూపరింటెండెంట్ అభినందించారు. సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డా. హరిచరణ్, డా.విజయఆనంద్ బాబు, ఇన్ చార్జ్ సీఎస్ఆర్ఎమ్ఓ డా.వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, హెచ్వోడీలు డా.శ్రీనివాసులు, డా.లక్ష్మీబాయి, డా.మాధవి శ్యామల, అసోసియేట్ ప్రొఫెసర్ డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి ఏడీ మలేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ అధికారులు మొండి వైఖరి మానుకోవాలి

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ట్రేడ్ లైసన్ అంటూ రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తులపై శానిటేషన్ అధికారులు మొండిగా వ్యవహరిస్తున్నారని సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు ఎం రాజశేఖర్, రోడ్డు సైడ్ చిన్న వ్యాపారస్తుల సంఘం (సీఐటీయూ) నగర కార్యదర్శి ఎస్ ఎం డి షరీఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారుల కంటే మొండిగా రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తులపై ఒకేసారి రూ. 7వేలు వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. గతంలో ట్రేడ్ లైసెన్స్ నిధులను ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏ రకంగా వసూలు చేస్తారని వారు ప్రశ్నించారు. ట్రేడ్ లైసెన్స్ ల పేరుతో చిరు వ్యాపారులపై భారం మోపడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. సమయం కూడా ఇవ్వకుండా ఇప్పుడే కట్టండి, లేకపోతే మీ అంగట్లో ఉన్న సామాన్లను మా ట్రాక్టర్ లో తీసుకెళ్తామని శానిటేషన్ అధికార బెదిరించడం సమంజసం కాదన్నారు. రెండు, మూడో కంతులలో ట్రేడ్ లైసెన్స్ డబ్బులు చెల్లించేందుకు అవకాశం కల్పించాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# అనిల్ అంబానీ సంస్థల్లో ఈడీ సోదాలు

మనగళం, ప్రముఖ పారిశ్రామిక వేత్త అనిల్ అంబానీకి మరో షాక్ తగిలింది. మనీలాండరింగ్ ఆరోపణలతో అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు గురువారం దాడులు చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీ, ముంబై నగరాల్లోని దాదాపు 40కిపైగా ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపడుతున్నారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ దాఖలు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ చర్యలు చేపట్టినట్లు తెలిసింది. 2017-19 మధ్య యస్ బ్యాంక్ నుంచి అనిల్ అంబానీ దాదాపు రూ.3 వేల కోట్ల రుణం తీసుకొని దారి మళ్లించారని ఆరోపణలు ఉన్నాయి. గ్రూప్ కంపెనీలకు రుణాలు ఇవ్వడానికి ముందు బ్యాంకు ప్రమోటర్లతో సంబంధం ఉన్న సంస్థలకు నిధులు బదిలీ అయ్యాయని ఈడీ ఆరోపణలు. ఈ కేసులో అనిల్ అంబానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను కూడా విచారిస్తున్నారు. దాదాపు 50 సంస్థలు, 25 మందిపై కేసులు నమోదైనట్లు తెలిసింది.

# "లక్ష్య"..సాధకురాలు

- మధ్యతరగతి కుటుంబాన..జన్మించారు
- ఉద్యోగ నేపథ్యమున్న ఇంట..పెరిగారు
- తల్లి,దండ్రుల నుంచి ఆదర్శ భావాలను, నైతిక విలువలను పుణికి పుచ్చుకున్నారు
- విద్యార్జనలో బాల్యం నుంచీ.. స్వతహాగా మంచి..చదువరే
- వైద్యురాలవ్వాలన్నది..చిన్ననాటి నుంచి తన..కల
- తాను గన్న కలను సాకారం చేసుకునేందుకు.. అహరహం..శ్రమించారు
- కఠోర సాధన జేసి,వైద్య రంగాన...కాలు మోపారు
- ఉన్నత విద్యలను అభ్యసించి, వైద్యురాలయ్యారు
- ప్రైవేటు కన్సల్టెంట్ గా పలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో.. విధులు నిర్వర్తించారు
- దంత వైద్య రంగాన...అధునాతన...సేవలను అందుబాటులోకి తేవాలని...తపించారు
- అత్యాధునిక పరికరాలతో...కూడిన దంత వైద్య చికిత్స కేంద్రాన్ని...అవసరార్థులైన బాధితులకు అందుబాటులోకి..తెచ్చారు
- విద్యతోనే..జీవన వికాసం సిద్ధిస్తుందంటోన్న... మహిళాభ్యుదయవాది
- దంత వైద్య నిపుణురాలిగా..పేరొందడమే తన జీవితాశయమంటోన్న...సత్యవాది

(మన గళం,కర్నూలు) : "...లక్ష్యం..సమోన్నతమైనదైతే..చేకూరే ఫలితమైనా, ప్రయోజనమైనా..అంతటి ఉదాత్తమమైనదిగనే..ఉంటుంది. అయితే..కేవలం ఓ లక్ష్యాన్ని నిర్ణయించుకోవడంతోనే సరిపోదు..ఆ లక్ష్య సాధనకు తగిన రీతిన శ్రమను జోడిస్తేనే..ఆశించిన ఫలితమన్నది..ఒనగూరుతుంది. ఇది చరిత చెప్పిన మాట..సమాజంలో వేనోళ్లా కొనియాడబడిన,కొనియాడబడుతోన్న..ఎందరెందరో ప్రముఖుల జీవితాలే..అందుకు సజీవ సాక్ష్యాలు. ఈ వాస్తవాన్ని త్రికరణశుద్ధిగా విశ్వసించి, ఆచరిస్తూ, తన తల్లి,దండ్రుల నుంచి అంది వచ్చిన ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకున్న తాను...అంచలంచెలుగా ఎదిగారు. పట్టుమని మూడు పదుల వయస్సైనా నిండని..వయసుననే...పలువురు రోగులకు వైద్య సేవలందించే..స్థాయికి చేరారు. తానే...ప్రముఖ దంత వైద్య నిపుణురాలు డాక్టర్ హిమబింధు..తన జీవితంలోని పలు విశేషాల సమాహారం..మన గళం..పాఠకులకు..ప్రత్యేకం..."




స్వగతం :
పూర్తి పేరు : డాక్టర్ హిమబింధు
తల్లి,దండ్రులు : రాజ్యలక్ష్మి,సుదర్శన్ దంపతులు
స్వస్థలం : వరంగల్
పుట్టిన తేదీ : 29.06.1987.

కుటుంబ నేపథ్యం : మధ్యతరగతి కుటుంబం వారిది. తన తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పని చేసేవారు. తండ్రి జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ.గా విధులు నిర్వర్తించేవారు. మొత్తం మీద వారిది ఉద్యోగ నేపథ్యమున్న చిన్న కుటుంబం. తాను తన తల్లి,దండ్రులకు ఒక్కరే సంతానం.

కుటుంబం : వారికి 2009, నవంబర్ 28న వివాహమైంది. తన భర్త పేరు యం.జయరాం, తాను అబ్కారీ శాఖలో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆ ఆదర్శ దంపతుల కుమారుడి పేరు నిధిష్, తాను చదువుకుంటున్నారు.

విద్యాభ్యాసం : తాను వరంగల్ లోని ప్రైవేట్ కాన్వెంట్ లో పదో తరగతి దాకా చదివారు. ఆనక ఇంటర్ కోర్సును విజయవాడ నగరంలోని శ్రీ చైతన్యలో అభ్యసించారు. ఆపై గుంటూరు నగరంలోని సిద్దార్థ డెంటల్ కాలేజీలో బి.డి.యస్., చిన్న పిల్లల విభాగంలో యం.డి.యస్.కోర్సులను పూర్తి చేశారు.

స్వతహాగా మంచి..చదువరే : తాను చిన్ననాటి నుంచీ స్వతహాగా మంచి చదువరే. అందులోనూ తన తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలాయె. ఇక తండ్రి సైతం ఉన్నతాధికారి కావడంతో వారి ప్రోత్సాహాన్ని అంది పుచ్చుకుని, ఎప్పటికప్పుడు తనలోని ప్రతిభా,పాటవాలకు మెరుగులద్దుకుని, తరగతి గదుల్లో విద్యార్జనలో అన్నింటా ముందుండేందుకే ఆమె ప్రాధాన్యమిచ్చేవారు.


స్వప్న..సాధకురాలే : చిన్నప్పటి నుంచి తనకు వైద్యురాలవ్వాలంటే ఎంతో ఇష్టం. రోగుల ప్రాణాలకు అభయమొసగే ఎంతో పవిత్రమైన ప్రొఫెషన్ లో స్థిరపడి, సమాజంలో అందరి నోటా వేనోళ్ళా కొనియాడబడాలనేది..తన...కల. తన ఆ కలను ఈడేర్చుకునేందుకు ఆమె కఠోరతపస్సే చేశారు. తాననుకున్నది నెరవేర్చుకుని, స్వప్నసాధకురాలయ్యారు.

వైద్య నిపుణురాలు : తన వైద్య విద్యాభ్యాసానంతరం ఆమె పలు ఆసుపత్రుల్లో కన్సల్టెంట్ గా పని చేశారు. పలు ప్రాంతాల్లో ప్రైవేటు ప్రాక్టీసు సైతం చేపట్టారు. అయితే తానెక్కడ పని చేసినా, రోగుల నుంచి మంచి ఫీడ్ బ్యాక్ ను పొంది, ఓ మంచి దంత వైద్య నిపుణురాలిగా ఆమె ఎదిగారు.

నిధీష్ డెంటల్ క్లీనిక్..అధినేత్రి : తాను దాదాపుగా ఓ 13 ఏళ్ల కాలం పాటు వివిధ ఆసుపత్రుల్లో ప్రైవేటు కన్సల్టెంట్ గా పని చేశాక..ఇంకా తానేదో అవసరార్థులైన రోగుల కోసం ఇంకా చేయాలనే అంతర్మథనం తనలో ఆరంభమైంది. ఇది క్రమ,క్రమంగా తనలో ఇంతింతై...వటుండింతయై..అన్న చందాన...అంతకంతకూ పెరిగిపోయిన నేపథ్యంలోనే...దంత సంబంధిత రోగులకు అన్ని వైద్య సేవలు ఒకే చోట అందే ఓ ఉదాత్త సేవా కేంద్రం ఆవిర్భవించింది. అదే..కర్నూలు నగరంలోని..నిధీష్ డెంటల్ క్లినిక్. 2022లో స్థానిక వెంకట రమణ కాలనీలో తన భర్త జయరాం సహాయ,సహకారాలతో..ఆమె పూర్తి స్థాయి, అత్యాధునిక వైద్య పరికరాలతో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేసి, రోగులకు విశేష వైద్య సేవలందిస్తున్నారు.

క్లినిక్ లో..సమోన్నత వైద్య చికిత్సలు : నిధీస్ డెంటల్ క్లినిక్ లో అవసరార్థులైన రోగులకు గత 3 ఏళ్లుగా సరైన,సత్వర సేవలు లభిస్తున్నాయి. రోగికి ఉన్న సమస్యను డయోగ్నైజ్ చేయడం, ఆనక..ఆక్యురేట్ క్లినికల్ సేవలందించేందుకే తాను ప్రాధాన్యమిస్తారు. అంటే దాదాపుగా వన్ స్టాప్ సొల్యూషన్ టు ఆల్ డెంటల్ ప్రాబ్లెమ్స్ అని చెప్పవచ్చున్నది నిర్వివాదాంశమే. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఇంప్లాంట్స్,ఆపరేషన్ థియేటర్లో అనెస్తీషియా ఇచ్చి శస్త్ర చికిత్సలు అందించడం..అంటే ఏ బెంగుళూరో, హైదరాబాద్ కో వెళ్లాల్సిన అగత్యమే లేకుండా, ఎలాంటి వ్యయ,ప్రయాసలు లేకుండా,సుదూర ప్రాంతాలకు వెళ్లకుండానే తగిన దంత వైద్య సేవలు అత్యాధునిక పరికరాలతో రోగులకు అందజేస్తున్నారు. ఇంప్లాంట్స్, రూట్ కెనాల్ ట్రీట్ మెంట్లు దాదాపుగా 2 వేలకు పైగా చేసిన ఘనత తనది. అంతే కాదు..దాదాపుగా వేయికి పైగా చిన్నారులకు సైతం రూట్ కెనాల్ చికిత్సలు చేశారు. జ్ఞాన దంతం చికిత్సలు, పూర్తి పండ్ల సెట్ల అమరిక,తదితర వైద్య సేవలు తమ క్లినిక్ లో అందజేస్తూ రోగులకు సహకరిస్తున్నారు. తన ఉద్దేశ్యం...ఒక్కటే..కమిటెడ్ టు ఎక్సలెన్స్...అంటే...తమ క్లినిక్ ను సంప్రదించిన రోగి సంపూర్ణ ఆరోగ్యవంతులై,చక్కటి చిరునవ్వుతో...వెలుపలికి వెళ్లాలన్నదే..నంటోన్న..తాను...ఓ..సమాజ హితైషి.

**...నిగర్వి, నిరాడంబరురాలు, మానవతావాది...రోగుల మది న(మె)చ్చిన...డాక్టర్, నిధీస్ డెంటల్ క్లినిక్ అధినేత్రి డాక్టర్ హిమబింధు..జీవిత విజయ ప్రస్థానమిది....**










స్ఫూర్తి-ఆదర్శం : ఇంకెవ్వరు..? తన తండ్రి సుదర్శన్, తన భర్త జయరాంలే. తన తండ్రిచ్చిన ప్రోత్సాహంతో ఈ స్థాయికి ఎదిగి, ప్రస్తుతం తన భర్త జయరాం సహాయ,సహకారాలతోనే..ముందుకు సాగుతున్నానని, వారే తనకు స్ఫూర్తని, వారే తనకు ఆదర్శమని ఆమె చెబుతుంటారు.

రుచి-అభిరుచి : తనకు మాంసాహార వంటకాలంటే మక్కువ ఎక్కువ. అయితే..అదీ తరచుగనే. చికెన్ బిరియానీని అప్పుడప్పుడూ తీసుకునే ఆమె సాధారణంగా సాంప్రదాయ వంటకాలనే ఇష్టపడతారు. ఇక, అభిరుచులంటే..తనకు చిత్రలేఖనం, ట్రెక్కింగ్ అంటే ఆసక్తి..అధికం.

బాధ-ఆనందం : తమ రెండో కుమారుడు నిక్షిత్(5) మరణం తనను తీవ్రంగా కలచి వేసింది. ఓ విధంగా చెప్పాలంటే..సుధీర్ఘకాలంగా...అంటే ఇప్పటికీ తనను వే(బా)ధిస్తూనే ఉంది. సెలవుల్లో వెకేషన్ కని మంత్రాలయం వెళితే కళ్ల

5 లో..






# సంపాదకీయం

నకిలీ విత్తులతో రైతులు చిత్తు

ప్రతిసారి నకిలీ విత్తనాలతో రైతులు మోసపోతున్నారు. దేశానికి అన్నం పెట్టేటువంటి రైతులు దళారుల చేతిలో మోసపోతు గోసపడుతున్నారు. వానాకాలం ప్రారంభమైతే చాలు దుక్కులన్నీ చదును చేసుకుని, పంట లు వేసుకోవడానికి సిద్ధంగా ఉంటాయి. ఇక వారికి కావాల్సింది నాణ్యమైనటువంటి విత్తనాలు. ఈ నాణ్యమైనటువంటి విత్తనాలకోసం వారు వారికి దగ్గరలో ఉన్నటువంటి ప్రైవేటు ఫర్టిలైజర్స్ షాపులపైన ఆధారపడుతుంటారు.అందులో కొంతమంది నాణ్యమైన విత్తనాలను రైతులకు ఇస్తే, కొంతమంది డబ్బే ప్రధానంగా నకిలీ విత్తనాలను విక్రయిస్తూ సంపాదిస్తున్నారు. ఇటీవల కాలంలో రకరకాల పేర్లతో, రకరకాల కంపెనీలతో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వర్షాలు ప్రారంభం కావడంతో నిషేధిత బిటి 3 (లూజ్) విత్తనాల విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి. గ్రామాలకు సంబంధించిన కొంతమంది ఓ ముఠాగా ఏర్పడి చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుండి నకిలీ బీటి 3 విత్తనాలను దిగుమతి చేసి రైతులకు కిలో రూ. 3000 లకు రైతులకు విక్రయిస్తున్నారు. ఇవేకాక రైతులు పెట్టేటువంటి పత్తి, వరి, మొక్కజొన్న, ఇతర పంటలకు సంబంధించిన, కూరగాయల, పండ్ల పంటలకు సంబంధించిన నకిలీ విత్తనాలు మార్కెట్లలో చాలాచోట్ల పట్టుబడుతున్నాయి. నకిలీ విత్తనాలే కాకుండా నకిలీ మందులు కూడా అనేకంగా ఉన్నాయి. పంటపై పిచికారి చేసేందుకు ప్రభుత్వ నిషేధిత గ్లైఫోసెట్ మందులు సైతం ముందస్తుగానే సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ప్రతి వానకాలం సీజన్‌లో కొంత మంది ముఠా సభ్యులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిసినప్పటికీ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తూతూ మంత్రంగా ఎరువుల దుకాణాల తనిఖీలు చేస్తున్నామంటూ చేతులు దులుపుకోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నకిలీ బిటి 3 విత్తనాల అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవి మంచి విత్తనాలను తీసుకొచ్చినటువంటి రైతులు వారి పొలాల్లో నాటి కొద్దిరోజుల తర్వాత పూత ఖాతా రాకపోవడం వల్ల అవి నకిలీ అని గుర్తించి అధికారులకు సమాచారం ఇస్తున్నారు. పంట వేసిన తర్వాత దానికి కొంత పెట్టుబడి కూడా పెట్టడం జరుగుతుంది. మరి ఈ నకిలీ విత్తనాలను గుర్తించడానికి రైతులకు అనేక అవగాహన కార్యక్రమాలు పెట్టినప్పటికీ, చదువు లేనటువంటి వారు వాటిని గుర్తించలేకపోతున్నారు.ముందుగా వారు కొనే ప్రతి విత్తనానికి ఫర్టిలైజర్ షాపుల యజమానితో రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. విత్తన అనుమతులు పొందిన మంచి కంపెనీల గుర్తింపు పొందిన డీలర్ల నుంచే విత్తనాలు కొనాలి. ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందినటువంటి లైసెన్స్ కలిగినటువంటి డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు తీసుకోవాలి. స్థానికంగా ఉన్న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు, ప్రభుత్వ వ్యవసాయ పనిముట్లు విత్తనాలు విక్రయించేటువంటి వారి వద్ద మాత్రమే విత్తనాలను తీసుకోవాలి. విత్తనాల బ్యాగును క్షుణ్ణంగా పరిశీలించి, దానిపైన ఉండే హాలో గ్రామ్ ఉందో లేదో సరిచూసుకొవాలి. ప్రతి బ్యాగ్‌కు బార్ కోడ్ ఉంటే దాన్ని స్కాన్ చేసినట్లయితే దాని పూర్తి వివరాలు మనకి కనిపిస్తాయి. విత్తన సంచి వెనక స్టిక్కర్ ఉందో లేదో చూసుకోవాలి. ప్రైవేటు కంపెనీల విత్తన సంచుల వెనుక భాగంలో పచ్చరంగు ట్యాగ్ అంటే రూట్ ఫుల్ లేబుల్ అని, లేదా నీలి ట్యాగ్ ఆధారంగా సర్టిఫైడ్ సీడ్ అని గుర్తించాలి. పత్తి, మిరప వంటి విత్తనాలకు పచ్చ ట్యాగ్ ఉండేలా చూసుకోవాలి. ప్రతి ట్యాగ్ పైన లైసెన్స్ లార్డ్ నెంబర్ క్యూఆర్ కోడ్ ఉంటేనే అది నమ్మకమైన విత్తనంగా గుర్తించాలి. మరొక ముఖ్య విషయం ఏమిటంటే ప్యాకింగ్ తేదీ, చెల్లుబాటు గల తేదీలను ముద్రించబడి ఉన్నాయా లేదా అనేది చూసుకోవాలి. అలా లేని వాటిని కొనొద్దు. ఇవే కాకుండా జీవసాంకేతికతను ఉపయోగించి జన్యు శాతం వంటి ప్రమాణాలు తప్పక మొలక శాతం 80 కంటే ఎక్కువ. జన్యు శాతం 98 కంటే ఎక్కువగా ఉండేలా చూడాలి. ఇలా చూసుకుని ఉన్నప్పుడే రైతులు నకిలి విత్తనాలు నుండి ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారు. లేకపోతే అధిక నష్టం వాటిల్లవచ్చు. అందుకే ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రైవేటు విత్తన విక్రయ కేంద్రాల పైన దాడులు జరిపి అవి మన్నికైనవా కావా అనేటువంటిది చూసుకోవాలి. వాటి తయారీ కేంద్రాలకు వెళ్లి విత్తనాలను పరీక్ష చేయాలి. పకడ్బందీ చర్యలు తీసుకుంటేనే నకిలీ విత్తనాలను అరికట్టవచ్చు. ఆ దిశగా ప్రభుత్వం, వ్యక్తులు పనిచేయాలి.


## "లక్ష్య".. సాధకురాలు



కొట్టుకుపోవడం...తనను ఎంతగానో...కన్నీటి పర్యంతమయ్యేలా చేసేసింది. ఇక ఆనందించిన సందర్భమంటే పి.జి.లో కాలేజీ టాపర్ గా వచ్చి, బంగారు పతకాన్ని సాధించిన క్షణం తన జీవితంలో ఎంతో మధురమైందంటుంటారామె.

బెస్ట్ ఫ్రెండ్స్ : బి.డి.యస్.లో తన రూంమేట్స్..సౌమ్య,కీర్తన,మాధురిలే.


స్ఫూర్తి–ఆదర్శం : ఇంకెవ్వరు..? తన తండ్రి సుదర్శన్, తన భర్త జయరాం లే. తన స్వస్థలం వరంగల్, తన భర్త స్వస్థలం అనంతపురం..కర్నూలులో తమకెవ్వరూ పెద్దగా లేకపోయినా..ఓ వైపు ఇల్లాలుగ, మరోవైపు వైద్య నిపుణురాలిగా...స్వశక్తితో తాను ముందుకు సాగుతున్నారు. తనను చదువులో చిన్ననాటి నుంచి తన తండ్రి ప్రోత్సహిస్తే తాను వైద్యురాలయ్యారు. తన భర్త సహాయ,సహకారాలతోనే అదే వైద్య రంగాన తాను వైద్య











నిపుణురాలిగా..ఎదగగలిగారామె.

నిరంతరం...అందుబాటులో : తాను కర్నూలు నగరంలోని స్థానిక వెంకటరామణ కాలనీలో ఉంటున్న తమ సొంత క్లినిక్ నిధిస్ డెంటల్ క్లినిక్ లో నిత్యం అవసరార్థులకు అందుబాటులో ఉంటుంటారు. తనను తమ క్లినిక్ లో దంత సమస్యలతో బాధపడే వరెవ్వరైనా నేరుగా కలువవచ్చని, అలా వీలు కాని పక్షంలో తన మొబైల్ నెంబర్లు..83328 46760, 91105 16920 లలో ఎప్పుడైనా సంప్రదించి, తగిన వైద్య సలహాలు పొందవచ్చంటోన్న తాను...నిస్సందేహంగా..ఓ..మానవతావాది.

మహిళాభ్యుదయవాది : పురుషాధిక్య ప్రపంచాన...ప్రస్తుతం...అకాశంలో సగం, అన్నింటా సమమనే..భావన మహిళల విషయంలో కొంత మార్పు వచ్చిన నేపథ్యంలో మహిళల ఆలోచనా విధానంలో సమూల మార్పులన్నవి రావాలని ఆమె చెబుతుంటారు. విద్యతోనే వికాసమన్నది సాధ్యపడుతుందని, తద్వారానే మహిళల జీవన వికాసమన్నది సిద్ధిస్తుందని అంటారామె. ఉపాధి,ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకుని, ఆర్థిక స్వావలంబన సాధిస్తేనే మహిళా లోకం అన్ని విధాలుగా బాగుపడుతుందని నేటి ఆధునిక మహిళగా మహిళా లోకానికి సూచిస్తున్న ఆమె..ఓ..మహిళా పక్షపాతి.

వారే..నిజమైన వైద్యులు : మీకు సంబంధించినంత వరకు ఓ నిజమైన వైద్యుడంటే ఎలా ఉండాలని తనను ప్రశ్నిస్తే..తాను ఠక్కున ఒక్కటే మాట చెబుతారు. కుల,మతాలు,ధనిక,పేద,లింగ,వయో బేధాలన్నవి లేకుండా అందరినీ సమానంగా చూస్తూ..రోగి సమస్యను తీర్చడమే పరమావధిగా వ్యవహరించేవారేనని చెబుతోన్న..తాను..ఓ..సత్యవాది.

జీవితాశయం : మరేంటో...కాదు...వన్ ఆఫ్ ద బెస్ట్ డెంటిస్ట్ ఇన్ కర్నూల్ అనే రీతిన పేరు,ప్రతిష్టలు సంపాదించాలన్నదే. దంత వైద్య నిపుణురాలిగా ఎవ్వరికి ఏ సమస్య వచ్చినా..ఠక్కున తన పేరు, తమ క్లినిక్ పేరు చెప్పుకునే స్థాయిలో చిరస్థాయిగా నిలవాలన్నది..తన జీవితాశయమంటోన్న తాను...ఓ...మానవతావాది.

**(యస్.బి.నందకిషోర్, సీనియర్ జర్నలిస్ట్
మొబైల్ నెంబర్స్ : 80087 88416,
94900 19196)**

## బదిలీపై వెళ్లినసర్వేయర్లుకు సన్మానం చేసిన తాసిల్దార్ రవికుమార్



మన గళండోన్ మండల పరిధిలోని గ్రామ సచివాలయంలో విధులు నిర్వహించిన గ్రామ సర్వేయర్లు ఇతర మండలాలకు బదిలీ కావడంతో ఎమ్మార్వో రవికుమార్ ఆధ్వర్యంలో పూలదండలు శాలువాలతో సన్మానించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సునీల్ రాజు, ఆర్ఐ మస్తాన్, సచివాలయ సిబ్బంది, స్థానిక అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

## వాహనాలు తనిఖీ చేపట్టిన ఎస్సై మమత

మన గళండోన్ పట్టణం సమీపం దగ్గర కోట్ల వారి పల్లె గ్రామంలో డోన్ రూరల్ ఎస్సై మమత ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో ద్విచక్ర వాహనదారులకు లైసెన్స్ హెల్మెట్, ఇన్స్ రెన్స్, రోడ్ టాక్స్ తప్పనిసరిగా ఉండాలని ద్విచక్ర వాహనదారులకు వివరించారు. సరైన పాత్రలులేని వాహనదారులకు జరిమానా విధించినట్లు తెలిపారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమావేశం వాయిదా

మనగళం, నంద్యాల : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమావేశం వాయిదా వేశామని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26వ తేదీన (శనివారం) ఉదయం 11 గంటలకు ఈ సమావేశం నిర్వహించాల్సి ఉందని, అనివార్య కారణాలమూలంగా వాయిదా వేయాల్సి వచ్చిందన్నారు. తదుపరి సమావేశం నిర్వహించే తేదీ, ఇతర వివరాలను సొసైటీ సభ్యులు, గౌరవ సభ్యలకు పత్రికాముఖంగా తెలుపుతామని కలెక్టర్ పేర్కొన్నారు.

## నంద్యాల జిల్లా కలెక్టర్ ను కలిసిన జీఎస్టీ జాయింట్ కమిషనర్


మనగళం, నంద్యాల: ఉమ్మడి జిల్లా జీఎస్టీ జాయింట్ కమిషనర్ నీరజ గురువారం నంద్యాల కలెక్టరేట్ లోని చాంబర్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేయాల్సిన జీఎస్టీకి సంబంధించి వివిధ అంశాలపై జాయింట్ కమిషనర్ కలెక్టరుతో చర్చించారు.



## అసాంఘిక కార్యకలాపాలు పై అవగాహన కల్పించిన రూరల్ సీఐ సీఎం రాకేష్



మన గళండోన్ రూరల్ సీఐ సీఎం రాకేష్ గురువారం మండల పరిధిలోని చిన్న మల్కాపురంగ్రామం లోనిజడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు మత్తు పదార్థాలు, బాల్యవివాహాలు మరియు సైబర్ క్రైమ్ మొదలగు అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో తప్పుదారిన నడవడం వలన వారి జీవితాలను వారి భ్రష్టు పట్టించుకోవడం జరుగుతుందని సమాజంలో కుటుంబానికి సైతం పరువు మర్యాదను తీసిన వారవుతారని, ప్రతి విద్యార్థి అనుకోవటం నడుచుకుంటూ బాగా చదువుకుని మంచి భవిష్యత్తును పొందాలని తెలిపారు.



## యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్ మరమ్మత్తులు



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : సంతోష్ నగర్ వద్ద జాతీయ రహదారిపై ప్రధాన తాగునీటి పైప్‌లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టినట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ వెల్లడించారు. గురువారం ఆయన మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రజలకు తాగునీటి సరఫరా తిరిగి ప్రారంభించేందుకు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఒక పైపునకు మరమ్మత్తులు పూర్తి అయ్యాయని, మరో పైపునకు మరమ్మత్తు పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, డీఈఈలు గిరిరాజ్, మనోహర్ రెడ్డి, ఏఈలు జనార్ధన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి : దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. గురువారం ఆయన ఖడక్‌పుర, వడ్డేగిరి ప్రాంతాల్లో పర్యటించారు. మురుగునీరు సక్రమంగా ప్రవహించేందుకు డ్రైనేజీ కాలువలపై ఆక్రమణలు తొలగించాలన్నారు. అవసరమైన నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా సుంకేసుల రహదారిని రూ.90 లక్షల ఎన్‌క్యాప్ నిధులతో చేపట్టిన విస్తరణ పనులను పరిశీలించారు. గాంధీ టవర్స్ వద్ద డ్రైనేజీ కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు జిలానీ, ముర్తుజ వలి, ట్రైనీ ఏఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల భవనాన్ని తక్షణమే నిర్మించాలి



మనగళం, కర్నూలు సిటీ: నగరంలోని మూడవ వార్డు బండి మిట్ట ప్రాంతంలోని శ్రీ పొట్టి శ్రీరాములు స్కూల్ బిల్డింగును తక్షణమే పూర్తి చేయాలని సీపీఎం నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎం డి షరీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల పర్యటనలో భాగంగా గురువారం ఆ స్కూల్ ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా స్కూల్లో అనేక రకాల సమస్యలను విద్యార్థినీ ,విద్యార్థులు నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. మంచినీరు లేవని, ప్రక్కన ఉన్న స్కూల్లో పోయి బాత్ రూమ్స్ వాడుకోవాల్సిన పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మౌలిక వసతులు కూడా ఈ స్కూల్లో లేకపోవడం ప్రభుత్వం యొక్క చేతగానితనానికి నిదర్శనం అన్నారు. డి ఈ ఓ, కలెక్టర్లు ఈ స్కూల్ ని సందర్శించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్ క్షావలి, బాషా భాయ్, రసూల్ అహ్మద్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభను విజయవంతం చేయండి..నాగాంజనేయులు



మన గళం అవుకు : ఈనెల 30 , 31వ తేదీ నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో నిర్వహించే సిపిఐ రెండవ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని అవుకు మండల సిపిఐ కార్యదర్శి నాగాంజనేయులు గురువారం అన్నారు. ఈ సందర్భంగా అవుకు సీపీఐ కార్యదర్శి నాగాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూలీ కార్మిక వ్యవసాయ కర్షక పేదలను ఇచ్చిన హామీలను నెరవేర్చక నిరుద్యోగులకు యువతకు నిరాశ చూపిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయలేక సాకులు చెబుతూ తప్పించుకుంటుందని అన్నారు. సిపిఐ ఎర్ర జెండా కార్మికులకు కూలీల నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముందుకు దూసుకు వెళు తున్నది .ఈ సిపిఐ ఎర్రజెండా ఇప్పటికీ వంద సంవత్సరములను పూర్తి చేసుకొని నిరువిరామంగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నది. ఈ రెండవ జాతీయ మహాసభలకు కార్మికులు, మేధావులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు ఈ మహాసభలకు తమ యొక్క ఆర్థిక సహాయ సహకారాలు అందించి మహాసభలను జయప్రదం చేయవలసినదిగా పిలుపునిచ్చారు .అనంతరం జిల్లా మహాసభలను కరపత్రం విడుదల చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సుధీరు, కిషోర్, సురేష్ ,సుబ్రహ్మణ్యం, చిన్నమ్మ అలాగే సిపిఐ నాయకులు కాసుల రమణ, అందే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాల అర్హతలను పునః పరిశీలించాలి

**– మార్గదర్శకులను త్వరితగతిన అన్వేషించాలి**
**– నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం**



మనగళం, కర్నూలు కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్ (పీ4) పథకం కింద బంగారు కుటుంబాల అర్హతలను పునః పరిశీలించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మార్గదర్శకులను కూడా త్వరితగతిన అన్వేషించాలని కమిషనర్ సూచించారు. గురువారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అడ్మిన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పీ4 పథకం కింద 10,600 బంగారు కుటుంబాలను గుర్తించామని, ఈ నెలాఖరులోగా వారి అర్హతలను మరోమారు పక్కాగా పరిశీలించాలని సూచించారు. 629 మంది మార్గదర్శకులను ఇప్పటికే ఎంపిక చేశామని, వారికి 3,709 మంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అనుసంధానం చేశామన్నారు. మిగిలిన బంగారు కుటుంబాలను ఆగస్టు 15 లోపు దత్తత తీసుకునేలా మార్గదర్శకులను అన్వేషించాలని తెలిపారు. సచివాలయంలో ఉన్న ప్రతి కార్యదర్శి ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అదేవిధంగా ఆస్తి పన్ను, కుళాయి, ట్రేడ్ లైసెన్స్ రుసుముల వసూళ్లపై దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, సూపరింటెండెంట్ మంజూర్ బాబు, స్పెషల్ ఆఫీసర్ సుహైల్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులను కలిసిన యువనాయకుడు.





మన గళం అవుకు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ నాయకులు రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ని , మాజీ ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి లను విజయవాడలోని వారి స్వగృహం నందు నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి ముఖ్య యువ నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# అర్ధరాత్రి రోడ్లపై బర్త్‌డే సంబరాలు

**– రెచ్చిపోతున్న యువకులు**
**– బాణాసంచా కాలుస్తూ చిందులేస్తున్న వైనం**
**– భయాందోళనలో స్థానికులు.... పట్టించుకోని పోలీసులు**

మన గళం, కర్నూలు సిటీ : నగరంలో అర్ధరాత్రి వేళ బర్త్‌డే వేడుకల పేరుతో కొంతమంది యువకులు శాంతిభద్రతలను తారుమారు చేస్తున్నారు. రాత్రి 10 గంటల తరువాత బాణా సంచ కాల్చడం నిషేధం. అయినా పట్టించుకోకుండా యువకులు రెచ్చిపోయి బాణాసంచాల మోతతో నివాస ప్రాంతాల్లో భయానక వాతావరణం నెలకొల్పుతున్నారు. ఇటీవల అర్ధరాత్రి బర్త్‌డే పార్టీలు ఎక్కువయ్యాయి. పెద్దగా కేకలు పెడుతూ, బైక్ సైలెన్సర్ల మోతలు, బాణాసంచాల శబ్దాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. చిన్నపిల్లలు, వృద్ధులు నిద్రలేక ఇబ్బందులు పడుతున్నారు.

పోలీసుల నిర్లక్ష్యమే కారణమా?

రాత్రి 10 గంటల తరువాత బాణాసంచాల నిషేధం నిబంధనలు ఉన్నప్పటికీ స్థానిక పోలీసులు సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎటువంటి కేసులు నమోదు చేయకపోవడం వల్లే యువకులు రెచ్చిపోయి మరింత ఆందోళనకర పరిస్థితులు సృష్టిస్తున్నారు.

ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ...

“చిన్నపిల్లలు భయంతో ఏడుస్తున్నారు. మా వృద్ధ తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. పోలీసులు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు,” అంటూ గణేష్ నగర్‌కు చెందిన ఓ వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారుల స్పందన అవసరం

ఈ పరిస్థితులపై మున్సిపల్, పోలీస్ అధికారుల నుంచి వెంటనే స్పందన రావాలి. నియమాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పౌర శాంతిభద్రతలకు భంగం కలిగించే ఘటనలను ముందుగానే అరికట్టాల్సిన అవసరం ఉంది.

## గడియారం ఆసుపత్రి వద్ద షాపుల తొలగింపు

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : పాతబస్తీలోని గడియారం ఆసుపత్రి వద్ద రహదారిపై ఆక్రమించి ఉన్న 15 షాపులను గురువారం నగరపాలక పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది తొలగించారు. ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగించే ఆక్రమణలను తొలగిస్తున్నట్లు సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, బిల్డింగ్ సూపర్వైజర్ మధుగోపాల్, ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## బంగారు కుటుంబాలను గుర్తించాలి




– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మనగళం, నంద్యాల: గ్రామ సభల ద్వారా మార్గదర్శిలతో పాటు అర్హులైన బంగారు కుటుంబాలను గుర్తించి... పేదరికం నుంచి అభివృద్ధి చెందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, ఆర్టీజీఎస్ లెన్స్ పై సూచనలు, నగర గ్యాస్ సరఫరాకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ మేరకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కలెక్టర్లకుదిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జేసి విష్ణు చరణ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ (పి–4 )మోడల్ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతోందన్నారు. జిల్లాలో గ్రామ సభల ద్వారా మార్గదర్శి, బంగారు కుటుంబాలను గుర్తించే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పేదరికంతో దిగువన ఉన్న కుటుంబాలను బంగారు కుటుంబముగా భావిస్తూ వారికి చేయూతనిచ్చే మార్గదర్శులను గుర్తించే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యుత్, ఇసుక, గృహ నిర్మాణం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు లైసెన్సుల జారీ తదితరాలలో పారదర్శక సేవలను అందించి ప్రజలలో అవగాహన పెంచాలని చెప్పారు. అలాగే ఆర్టీజీయస్ లో రోజువారి కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలను జిల్లా స్థాయి అధికారులు, మండలంలో తాసిల్దార్, ఎంపీడీఓలు అవగాహన పెంచుకొని ప్రగతి సాధనకు కృషి చేయాలి. అలాగే జిల్లాకు సంబంధించి ప్రగతి డేటాలో ప్రభుత్వం నిర్దేశించిన డాక్యుమెంట్లను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

శుక్రవారం
25 - 07 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## బీసీ బాలుర కళాశాల హాస్టల్ కు సొంత భవనం ఏర్పాటు చేయాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్

మన గళం కోడుమూరు: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో ఉన్న బీసి బాలుర కళాశాల వసతి గృహన్ని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి మాట్లాడుతూ గత25 సంవత్సరాల నుంచి బీసి బాలుర కళాశాల హాస్టల్ అద్దె భవనంలో కొనసాగుతుంది. విద్యార్థులు చాలి చాలక స్థలంలో చాలా ఇబ్బందులు పడుతూ వారు చదువులు చదువుకుంటున్నారు. ఉన్న అద్దె భవనంలో అనేక సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను హాస్టల్ లో వదిలి వారి తల్లిదండ్రులు వారి జీవన ఆధారం కోసం వలసకు హైదరాబాద్, గుంటూరు, బెంగుళూరుకు వెళ్తారు. కావున విద్యార్థుల బంగారు భవిష్యత్తును ఉన్నత అధికారుల దృష్టిలో ఉంచుకొని తక్షణమే బీసి బాలుర కళాశాల వసతి గృహానికి నూతన భవనం ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులను కలుపుకొని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన, రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహిస్తామని ఏఐఎస్ఎఫ్ గా హెచ్చరించారు. ఈ హాస్టల్ సందర్శన



కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎస్. అల్తాఫ్ బాషా, మండల ఉపాధ్యక్షులు వీరంజినేయులు, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు

## దక్షిణాఫ్రికా కంపెనీపై నాట్కో ఆసకి

మన గళం హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే నాట్కో ఫార్మా వ్యాపార విస్తరణ చేపట్టింది. ఇందులో భాగంగా దక్షిణా ఫ్రికాకు చెందిన ఫార్మా కంపెనీ యాడ్కాక్ ఇన్గ్రామ్ హెూల్డింగ్స్ ఈక్విటీలో 36 శాతం మైనారిటీ వాటా కొనుగోలు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇందుకోసం యాడ్కాక్ ఇన్గ్రామ్ వాటాదారులకు ఒక్కో షేరుకు 4.27 డాలర్ల చొప్పున 22.6 కోట్ల డాలర్లు (సుమారు రూ.2,100 కోట్లు) చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. వాటాదారులు ఇందుకు అంగీకరిస్తే యాడ్కాక్ ఇన్గ్రామ్ ఈక్విటీలో నాట్కో ఫార్మాకు 35.75 వాటా లభిస్తుంది. నాట్కో ఫార్మాకు ఇప్పటికే ఈ కంపెనీ ఈక్విటీలో 0.8 శాతం వాటా ఉంది. అన్ని అనుమతులు లబిస్తే నాలుగు నెలల్లో ఈ లావాదేవీ పూర్తవుతుందని భావిస్తున్నారు.


## డోన్ లో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

మన గళండోన్లిబీజేపీ పార్టీ ఆదేశాల మేరకు డోన్ లో వెంకటనాయుని పల్లె రోడ్డు సమీపంలో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు, వారు మాట్లాడుతూ ప్రకృతి లో భాగంగా చెట్లు చాలా ప్రాముఖ్యత కలిగి ఉన్నాయుఅని మానవాళికి చాలా అవసరం చెట్లు అని అందులో భాగంగా బీజేపీ పార్టీ తల్లీ పేరుతో మొక్కలు నాటాలి అని పిలుపునిచ్చారు, ఆ పిలుపు మేరకు మొక్కలు నాటిన బీజేపీ నాయకులు ఈ కార్యక్రమం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, ఆర్మీ రామయ్య, %ఖజ% మద్దిలేటి, దామోదర్ నాయుడు, రామచంద్ర నాయుడు, ముదిరాజ్ లక్ష్మి నారాయణ మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు



## సానుకూల సంకేతాలతో మార్కెట్ దూకుడు

మన గళం అమెరికా, జపాన్ దేశాల మధ్య వాణిజ్య ఒప్పం దం వార్తలతో ఆసియా మార్కె ట్ల నుంచి అందిన సానుకూల సంకేతాల నడుమ బుధవారం మన ఈక్విటీ మార్కెట్ దూకుడు ప్రదర్శించింది. బ్యాంకింగ్, ఆయిల్ రంగాల షేర్లలో విలువ ఆధారిత కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 539.83 పాయింట్లు లాభపడి 82,726.64 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సూచీ 599.62 పాయింట్ల లాభంతో 82,786.43కి తాకింది. నిఫ్టీ 159 పాయింట్ల లాభంతో 25,219.90 వద్ద క్లోజయింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు ఒక దశలో 52 వారాల గరిష్ఠ స్థాయిని తాకినా చివరికి 1 శాతం లాభంతో ముగిశాయి. లక్ష్మీ ఇండియా



ఫైనాన్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ఈ నెల 29న ప్రారంభమై 31న ముగుస్తుంది. షేరు ధర శ్రేణిని రూ.150–158గా కంపెనీ ప్రకటించింది.

## ఇండియా-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.. ఎవరికి లాభం..?

మన గళంభారత్-యునైటెడ్ కింగ్డమ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మరొకొన్ని గంటల్లో పూర్తి కాబోతోంది. ప్రధాని మోదీ తన ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా గురువారం నాడు ఈ ఒప్పందంపై సంతకం చేయబోతున్నారు. ఇరు దేశాల మధ్య ఇది సమగ్రా ఆర్థిక, వాణిజ్య ఒప్పందంగా నిలవబోతోంది. 2030 నాటికి ఈ రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని 120 బిలియన్ డాలర్లకు పెంచాలని నిర్ణయించుకున్నారు. ఈ ఒప్పందం వల్ల ఇరు దేశాల్లో పలు రంగాలు లాభపడబోతున్నాయి. యూకేలో ప్రస్తుతం వెయ్యికి పైగా భారతీయ కంపెనీలు కార్యకలాపాలను సాగిస్తున్నాయి. వీటిల్లో లక్ష మందికి పైగా పని చేస్తున్నారు. భారతీయ పారిశ్రామిక వేత్తలు యూకేలో 1.73 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టారు. ఇక, భారత్లో యూకే పారిశ్రామికవేత్తలు 3.11 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టారు. భారత్లో యూకే ఆరో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారుగా నిలిచింది. కాగా, ఈ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ బ్రిటిష్ పార్లమెంట్, భారత కేంద్ర మంత్రివర్గం నుంచి చట్టపరమైన అనుమతులు పొందిన తర్వాత, ఒక సంవత్సరంలోపు అమల్లోకి వస్తుందని భావిస్తున్నారు.






భారత్ నుంచి యూకే పొందే రాయితీలు : ప్రస్తుతం యూకే నుంచి భారత్కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. ఈ ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 75 శాతానికి దిగి వస్తాయి. రాబోయే పదేళ్లలో ఆ పన్నులు 40 శాతానికి తగ్గుతాయి. యూకే తయారీ కార్లకు భారత్లో ప్రస్తుతం వంద శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు పది శాతానికి తగ్గుతాయి.

సౌందర్య సాధనాలు, సాల్మన్, చాక్లెట్లు, బిస్కెట్లు, వైద్య పరికరాలతో సహా అనేక యూకే ఉత్పత్తులపై భారత్ పన్నులను తగ్గించబోతోంది.

యూకే నుంచి భారత్ పొందే రాయితీలు : భారత్ నుంచి యూకేకు ఎగుమతి అయ్యే దాదాపు 99 శాతం వస్తువులపై పూర్తి పన్ను మినహాయింపు ఉంటుంది. వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై యూకే ప్రభుత్వం ప్రస్తుతం 16 శాతం వరకు పన్ను విధిస్తోంది. ఇకపై ఈ ఉత్పత్తులకు యూకేలో పన్ను నుంచి మినహాయింపు లభిస్తుంది.

ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

## అంచనాలను మించిన త్రైమాసిక ఫలితాలు





మన గళం దేశంలో రెండో అతిపెద్ద ఐటీ సేవల కంపెనీ ఇన్ఫోసిస్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు మార్కెట్ వర్గాల అంచనాలను మించా యి. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికానికి ఇన్ఫోసిస్ ఏకీకృత నికర లాభం రూ.6,921 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి ఆర్జించిన రూ.6,368 కోట్ల లాభంతో పోలిస్తే 8.7 శాతం వృద్ధి కనబరిచింది. ఈ క్యూ1లో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 7.53% పెరిగి రూ.42,279 కోట్లు గా నమోదైంది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సేవల్లో బలమైన పనితీరుతో పాటు కొత్త డీల్స్ ఇందుకు దోహదపడ్డాయని కంపెనీ పేర్కొంది. ఈ మార్చితో ముగిసిన త్రైమాసికం తో పోలిస్తే నికర లాభం 1.5% తగ్గగా.. ఆదాయం మాత్రం 3.3% పెరిగింది.

మరిన్ని ముఖ్యాంశాలు.. : ఈ ఆర్థిక సంవత్సరానికి కంపెనీ ఆదాయ వృద్ధి అంచనాను గతంలో ప్రకటించిన 0–3 శాతం నుంచి 1–3 శాతానికి మెరుగుపరిచింది. మార్జిన్ అంచనాను మాత్రం 20–22 శాతంగా కొనసాగించింది. గత త్రైమాసికంలో 380 కోట్ల డాలర్ల విలువైన బడా డీల్స్ను దక్కించుకున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ జూన్ చివరి నాటికి మొత్తం యాక్టివ్ క్లయింట్ల సంఖ్య మాత్రం 1,861కు తగ్గింది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో ఈ సంఖ్య 1,869గా ఉంది. క్యూ1లో కంపెనీ మొత్తం సిబ్బంది సంఖ్య కేవలం 210 పెరుగుదలతో 3,23,788కి చేరింది. ఉద్యోగుల వలసల రేటు 14.4 శాతానికి పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాంగణ నియామకాల ద్వారా 20,000 మందిని ఉద్యోగంలో చేర్చుకోనున్నట్లు కంపెనీ ఇదివరకే ప్రకటించింది. విభాగాలవారీగా చూస్తే, ఈ క్యూ1లో కంపెనీ మొత్తం ఆదాయంలో 27.9 శాతం ఆర్థిక సేవల రంగం నుంచి సమకూరింది. తయారీ రంగం వాటా 16.1 శాతం, రిటైల్ రంగం వాటా 13.4 శాతంగా ఉంది. మార్కెట్ల వారీగా, మొత్తం ఆదాయంలో ఉత్తర అమెరికా వాటా 56.5 శాతానికి తగ్గింది. అయినప్పటికీ, కంపెనీకి అత్యధిక ఆదాయం ఈ మార్కెట్ నుంచే సమకూరుతోంది. యూరప్ మార్కెట్ వాటా 31.5 శాతానికి పెరిగింది. గడిచిన కొన్ని త్రైమాసికాలుగా కంపెనీ యూరప్ మార్కెట్లో బలమైన పనితీరు కనబరుస్తూ వస్తోందని ఇన్ఫోసిస్ సీఎఫ్ఓ జయేశ్ సంఘ్రాజ్కా అన్నారు. ఇది కొన్సెల్జ్రతం యూరప్లో కంపెనీ పెట్టిన పెట్టుబడుల ప్రతిఫలమని ఆయన పేర్కొన్నారు. బీఎస్ఈలో బుధవారం ట్రేడింగ్ ముగిసేసరికి, ఇన్ఫోసిస్ షేరు ధర 0.27 శాతం పెరిగి రూ.1,574.40 వద్ద స్థిరపడింది.

## వాట్సాప్‌లో కుప్పలు తెప్పలుగా మెసేజ్‌లు వస్తున్నాయా..?

మన గళం వాట్సాప్ యూజర్లకు మెటా కంపెనీ గుడ్న్యూస్ చెప్పింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది యూజర్ల కోసం ఎప్పటికప్పుడు సరికొత్త ఫీచర్స్ను పరిచయం చేస్తుంటుంది. వాట్సాప్లో కుప్పలు తెప్పలు సందేశాలు వస్తుంటాయి. వాటన్నింటిని చదవడం ఇబ్బందికరంగా మారుతున్నది. ఈ క్రమంలోనే సరికొత్తగా వాట్సాప్కు 'క్విక్ రీక్యాప్' పేరుతో కొత్త ఏఐ ఎనేబుల్డ్ ఫీచర్ను జోడించబోతున్నది. దాంతో యూజర్లు చదవలేని మల్టిపుల్ మెస్సేజెస్ ముఖ్యాంశాలను తెలుసుకునే అవకాశం ఉంటుంది. అంటే ఒక్కో మెసేజ్ను చదవాల్సిన అవసరం లేకుండా అన్నింటిని కలిపి ముఖ్యాంశాలను అందిస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ వాట్సాప్ ఆండ్రాయిడ్ బీటా వెర్షన్ 2.25.21.12లో బీటా టెస్టర్లకు అందుబాటులో ఉందని వాట్సాప్ ట్రాకర్ వాబీఇన్ఫో వెల్లడించింది.





క్విక్ రీక్యాప్ ఫీచర్ అంటే..? : వాట్సాప్ చాలాకాలంగా వాట్సాప్కు దూరంగా ఉన్న.. మల్టిపుల్ చాట్స్లో వచ్చిన అన్రీడ్ మెస్సేజెస్ను చదవాల్సిన యూజర్లకు ఈ ఫీచర్ ప్రత్యేకంగా చాలా ఉపయోగకరంగా ఉండనున్నది. ఇది వాట్సాప్లో ఇప్పటికే ఉన్న 'మెస్సేజ్ సమరీస్' ఫీచర్పై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం యూఎస్లో చాట్ సారాంశాన్ని చూపించే ఫీచర్ అందుబాటులో ఉంది. కానీ, క్విక్ రీక్యాప్ ఫీచర్ దాని కంటే చాలా అడ్వాన్స్డ్గా ఉంటుంది. వినియోగదారులు ఒకేసారి ఐదు చాట్లను ఎంచుకొని ఏఐ ద్వారా ప్రతి చాట్ సంక్షిప్త సమాచారాన్ని పొందే అవకాశం ఉంటుంది. వాటి మెస్సేజ్ థ్రెడ్ల ద్వారా మళ్లీ మళ్లీ స్క్రోల్ చేయకుండా ఉంటుంది.

ఈ ఫీచర్ను ఎలా ఉపయోగించాలి..? : షేర్ చేసిన స్క్రీన్షాట్ ప్రకారం, యూజర్లు 'చాట్స్' ట్యాబ్లోకి వెళ్లి ఒక్కటి కాదు.. ఒకేసారి ఎన్నో చాట్స్ను సెలెక్ట్ చేయొచ్చు. ఎగువ కుడి వైపున పైభాగంలో ఉన్న త్రీ-డాట్ మెనూను టాప్ రైట్లో టాప్ చేస్తే.. అక్కడ '%ాబఙఅఎని =వమిబూ%' అనే ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని సెలెక్ట్ చేస్తే, మెటా రూపొందించిన %ా× ఐలతీమ౦%మెసేజ్ను విశ్లేషించి, ప్రతి చాట్కి చిన్న సమరీని చూపిస్తుంది. ఇలానే యూజర్లకు మెసేజ్ కంటెంట్ త్వరగా అర్థమయ్యేలా చేసి.. అవసరమైన సమాచారం త్వరగా అందించడమే ఈ ఫీచర్ ఉద్దేశ్యం.

సెక్యూరిటీ.. ? : ఈ ఫీచర్ మెటా 'ప్రైవేట్ ప్రాసెసింగ్' టెక్నాలజీ ఆధారంగా పని చేస్తుంది. యూజర్ల ప్రైవసీ పూర్తిగా రక్షణ ఉంటుందని నివేదిక పేర్కొంది. ఎండ్-టు-ఎండ్ ఎన్క్రిప్షన్, సెక్యూర్ ఎన్క్లేవ్, ఐసోలేటెడ్ కంప్యూటేషన్ వంటి టెక్నాలజీలతో మెసేజెస్ పూర్తిగా సురక్షితంగా ఉండేలా చూసుకుంటారు. అంటే మీ ఒరిజినల్ మెసేజ్ కానీ, %ా××% రూపొందించిన సమరీ కానీ ఏ పరిస్థితుల్లోనూ మెటా, వాట్సాప్ వాటిని చూడలేవు. ఇది యూజర్ల గోప్యత కోసం తీసుకున్న ప్రధాన జాగ్రత్తల్లో ఒకటి. కొత్త ఫీచర్ పూర్తిగా ఆప్షనల్ మాత్రమే డిఫాల్ట్గా ఉండదు. సెట్టింగ్స్లోకి వెళ్లి యూజర్లు మాన్యువల్గానే ఎనేబుల్ చేసుకోవాల్సి ఉంటుంది. దాంతో పాటు 'అడ్వాన్స్డ్ చాట్ ప్రైవసీ' సెట్టింగ్ వర్తించే చాట్లను ఈ ఫీచర్ ఆటోమేటిక్గా మినహాయిస్తుంది. అంటే ప్రైవసీ ఎక్కువగా అవసరమైన చాట్స్పై ఈ ఫీచర్ పనిచేయదు. యూజర్ల కంట్రోల్, గోప్యత, సెక్యూరిటీ అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఈ ఫీచర్ రూపొందించినట్లుగా తెలుస్తున్నది.

# బాలీవుడ్‌లో కలెక్షన్ల సునామీ..! ఛావా రికార్డులు మటాష్



మన గళం మోహిత్ సూరి దర్శకత్వంలో వచ్చిన బాలీవుడ్ రొమాంటిక్ డ్రామా చిత్రం సయ్యారా థియేటర్లలో కాసుల వర్షం కురిపిస్తోంది. గత వారం థియేటర్లలోకి వచ్చిన బాలీవుడ్ రొమాంటిక్ డ్రామా చిత్రం సయ్యారా విడుదలైన అన్ని చోట్లా సంచలనం సృష్టిస్తోంది. యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించిన ఈ సినిమాతో బాలీవుడ్ అలనాటి నటుడు చుంకీపాండే తనయుడు, బాలీవుడ్ అగ్ర కథానాయిక అనన్యా పాండే సోదరుడు అహాన్ పాండే, హీరోగా అనీత్ పద్దా హీరోయిన్‌గా హిందీ తెరకు పరిచయం అయ్యారు. అయితే.. అంతా కొత్త వారితో తీసిన ఈ మూవీ విడుదలైన నాలుగు రోజుల్లోనే 100 కోట్ల క్లబ్‌లోకి దూసుకెళ్లడం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మూవీలో హీరో, హీరోయిన్ల మధ్య కుదిరిన అద్భుతమైన కెమిస్ట్రీ, మనసును హత్తుకునే పాటలు, ఎమోషనల్ టచ్, సినిమా రిలీజ్ కు ముందే పాటలతో దేశవ్యాప్తంగా క్రియేట్ అయిన హైప్ అన్నీ కలిసి ఈ సినిమాను పీక్స్‌కి తీసుకెళ్లాయి. అంతేగాక సోషల్ మీడియాలో ప్రేక్షకుల నుంచి వస్తోన్న రెస్పాన్స్, వారి వీడియోలు వైరల్ అయి మరింతగా కలెక్షన్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సినిమా విడుదలైన నాలుగో రోజు మాములుగా అయితే కలెక్షన్లు సగానిక పడి పోతుంటాయి.. కానీ ఈ సినిమా విషయంలో సీన్ రివర్స్ అయి సోమవారం ఒక్క రోజే రూ.24.25 కోట్లు నెట్ వసూలు చేసి మేకర్స్‌నే ఖంగు తినేలా చేసింది. అంతేకాదు ఈ కలెక్షన్లు.. సినిమా రిలీజ్ రోజు శుక్రవారం వచ్చిన ఓపెనింగ్స్ కంటే ఎక్కువగా ఉండటం విశేషం. పైపెచ్చు ఇటీవల వచ్చిన హౌస్‌ఫుల్ 5, రైడ్ 2, సితారే జమీన్ పర్, చావా వంటి బ్లాక్‌బస్టర్ల సోమవారం రికార్డులనూ దాటేసింది. దాంతో 2025లో ఇప్పటి వరకు అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ సినిమాగా 'సయ్యారా' రికార్డు సృష్టించింది. ఇంకా లాంగ్ రన్ ఉండడంతో మున్ముందు ఈ చిత్రం ఇంకా మరిన్ని రికార్డులు నమోదు చేసే అవకాశముందని బాలీవుడ్ అంచనా వేస్తోంది. ముఖ్యంగా కొత్త నటీనటులతో ఇంత భారీ రికార్డు క్రియేట్ చేయడం హిస్టరీలో నిలిచిపోయే విషయం.

# కొల్లగొట్టినాదిరో.. మోత మోగిపోవాల్సిందే..!



మన గళం అనసూయ భరద్వాజ్ చెప్పింది వందకు వంద శాతం నిజమే. లిరికల్ వీడియోగా కొల్లగొట్టినదిరో పాటను చూసినప్పుడు అంతగా జనాలకు ఎక్కలేదు. కానీ సినిమా విడుదలైన తర్వాత ఆ పాటకు మంచి క్రేజ్ వచ్చింది.

'అదృష్టవశాత్తు పవన్‌కల్యాణ్‌తో గారితో నేనొక బ్యూటిఫుల్ సాంగ్ చేశాను. టెలివిజన్, ఎంటర్‌టైన్‌మెంట్స్ షోస్‌లో ఆ పాట మోతమోగిపోయేంత బ్యూటిఫుల్‌గా ఉంటుంది' అని హరిహర వీరమల్లు చిత్రంలో ఆమె చేసిన 'కొల్లగొట్టినాదిరో' పాట గురించి ఈటీవీ షోలో చెప్పారు యాంకర్, నటి అనసూయ భరద్వాజ్. ఆమె చెప్పింది వందకు వంద శాతం నిజమే. లిరికల్ వీడియోగా ఆ పాటను చూసినప్పుడు అంతగా జనాలకు ఎక్కలేదు. కానీ సినిమా విడుదలైన తర్వాత ఆ పాటకు మంచి క్రేజ్ వచ్చింది. పవన్‌కల్యాణ్‌కు కూడా మంచి డాన్స్ నంబర్ అని చెప్పొచ్చు. పవన్ క్రేజ్‌కు అనసూయ, పూజితా పొన్నాడ గ్లామర్ యాడ్ కావడంతో పాటకు మరింత గ్లామర్ వచ్చింది. సాంగ్ లిరిక్స్‌తోపాటు కొరియోగ్రఫీ కూడా బాగా కుదిరింది. థియేటర్‌లో ఆ పాటకు ప్రేక్షకాదరణ బావుంది. దీన్ని బట్టి చూస్తే అనసూయ చెప్పిన మాట నిజమే అనిపిస్తుంది. ఈ పాట టీవీల్లో, ఎంటర్‌టైన్‌మెంట్ షోల్లో మారుమోగిపోవడం ఖాయం అనిపిస్తుంది. పవన్‌కల్యాణ్ హీరోగా నటించిన చిత్రమిది. 70 శాతం చిత్రానికి క్రిష్ దర్శకత్వం వహించగా, మిగతా పార్టును చిత్ర నిర్మాత ఎ.ఎం. రత్నం కుమారుడు జ్యోతికృష్ణ డైరెక్ట్ చేశారు. నిధీ అగర్వాల్ పంచమి పాత్రలో మెరిసింది. గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చిందీ సినిమా.

# 'డెకాయిట్' షూటింగ్‌లో ప్రమాదం

మన గళం అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న క్రేజీ యాక్షన్ థ్రిల్లర్ 'డెకాయిట్' షూటింగ్‌లో అపశృతి చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో జరుగుతున్న చిత్ర షూటింగ్‌లో అనుకోని ఘటన చోటుచేసుకోవడంతో ప్రధాన నటులు ఇద్దరు గాయపడ్డారు. అదృష్టవశాత్తూ వారిద్దరికీ స్వల్ప గాయాలే అయ్యాయని సమాచారం. ఈ సినిమాకి షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల జరిగిన యాక్షన్ సీక్వెన్స్‌లో ఓ స్టంట్ సన్నివేశం సమయంలో, అడివి శేష్, మృణాల్ అనుకోకుండా కింద పడిపోయారు. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలైనప్పటికీ, పెద్దగా గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సెట్‌లోనే ప్రాథమిక చికిత్స తీసుకుని, మిగిలిన షూటింగ్‌ను పూర్తి చేశారు. పనిపట్ల వారి డెడికేషన్ చూసి చిత్ర యూనిట్‌తో పాటు నెటిజన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న విడుదల చేయాలని టీమ్ భావిస్తోంది. యాక్షన్, థ్రిల్లింగ్ కథనంతో పాటు అద్భుత విజువల్స్‌తో రూపొందుతున్న ఈ సినిమా పట్ల భారీ అంచనాలు ఉన్నాయి.అడివి శేష్ ఇటీవల వరుస విజయాలతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. 'గూఢచారి', 'ఎవరు', 'హిట్ 2' లాంటి చిత్రాలతో కమర్షియల్ విజయాలు అందుకున్నాడు. మరోవైపు మృణాల్ ఠాకూర్, 'సీతారామం' సినిమా ద్వారా తెలుగులో భారీ క్రేజ్ సంపాదించింది. త్వరలో ఆమె అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందే చిత్రంలోనూ నటించనుంది. 'డెకాయిట్' షూటింగ్‌లో ఈ చిన్నపాటి ప్రమాదం చిత్ర యూనిట్‌కి కాస్త గందరగోళాన్ని కలిగించినా, హీరో–హీరోయిన్లు సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అభిమానులు కూడా సోషల్ మీడియా వేదికగా శేషూ, మృణాల్ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. కానీ వారు బాగానే ఉన్నారని అప్‌డేట్ రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన తర్వాత, 'డెకాయిట్'పై మరింత ఆసక్తి పెరిగింది. సినిమా విడుదల కోసం అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.



# భళా..దివ్య

మన గళం : భారత చిచ్చర పిడుగు దివ్యా దేశ్‌ముఖ్ చరిత్ర సృష్టించింది. మహిళల చెస్ వరల్డ్ కప్‌లో 19 ఏళ్ల దివ్య ఫైనల్లో అడుగుపెట్టింది. తద్వారా ఈ మెగా టోర్నమెంట్ టైటిల్ ఫైట్‌కు చేరిన తొలి భారత క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. చైనా జీఎం, ప్రపంచ మాజీ చాంపియన్ టోన్ జోంగ్‌యితో బుధవారం జరిగిన సెమీఫైనల్ రెండో గేమ్‌లో తెల్లపావులతో ఆడిన దివ్య విజయం సాధించింది. దాంతో 1.5–0.5 పాయింట్ల తేడాతో ఆమె టైటిల్ ఫైట్‌లో ప్రవేశించింది. సెమీస్ తొలి గేమ్‌ను దివ్య డ్రా చేసిన సంగతి తెలిసిందే. ప్రపంచ కప్ ఫైనల్ ప్రవేశం దరిమిలా.. 2026లో జరిగే క్యాండిడేట్స్ టోర్నీకి దివ్య క్వాలిఫై అయ్యింది. ప్రస్తుత ప్రపంచ చాంపియన్ ఝు జినెర్‌తో తలపడే చాలెంజర్‌ను క్యాండిడేట్స్ టోర్నమెంట్ ద్వారా నిర్ధారిస్తారు. అంతేకాదు..సెమీఫైనల్ గెలుపుతో దివ్య తొలి గ్రాండ్‌మాస్టర్ (జీఎం) నార్మ్‌నూ సొంతం చేసుకుంది. మరో భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి సెమీఫైనల్ ఫలితం టైబ్రేకర్‌లో తేలనుంది. చైనా గ్రాండ్ మాస్టర్ లి టింగ్జీతో సెమీఫైనల్ రెండో గేమ్‌ను హంపి డ్రా చేసుకుంది. హంపి–టింగ్జీ మొదటి గేమ్‌లో కూడా ఫలితం తేలని విషయం తెలిసిందే. ఫలితంగా రెండు క్లాసికల్ గేమ్‌ల అనంతరం హంపి, టింగ్జీ చెరో పాయింట్‌తో సమంగా నిలిచారు. దాంతో గురువారం జరిగే టైబ్రేకర్‌లో హంపి–లి టింగ్జీ అమీతుమీ తేల్చుకోనున్నారు.



# అంద్రియాతో వీనస్ నిశ్చితార్థం

మన గళం అమెరికా టెన్నిస్ దిగ్గజం వీనస్ విలియమ్స్ త్వరలో కొత్త జీవితం ఆరంభించబోతున్నది. నటుడు, దర్శకుడు అంద్రియా ప్రెటీతో తన నిశ్చితార్థం ఖరారైనట్లు వీనస్ తాజాగా ప్రకటించింది. చాలా రోజుల తర్వాత తిరిగి బరిలోకి దిగిన వీనస్ తన తొలి విజయం తర్వాత జరిగిన మీడియా భేటీలో ఈ విషయాన్ని వెల్లడించింది.



# భారత్‌దే వన్డే సిరీస్





మన గళం చెస్టర్ లీ స్ట్రీట్: ప్రతిష్టాత్మక వన్డే ప్రపంచకప్ టోర్నీకి ముందు భారత మహిళల జట్టు సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. టీ20 సిరీస్ గెలిచి కొత్త చరిత్ర సృష్టించిన టీమ్‌ఇండియా వన్డే సిరీస్ దక్కించుకుని ఔరా అనిపించింది. మంగళవారం అర్ధరాత్రి ముగిసిన మూడో వన్డేలో భారత్ 13 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. తద్వారా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–1తో కైవసం చేసుకుంది. భారత్ నిర్దేశించిన 319 పరుగుల లక్ష్యఛేదనలో యువ పేసర్ క్రాంతి గౌడ్(6–52) ఆరు వికెట్ల విజృంభణతో ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ సీవర్ బ్రంట్(105 బంతుల్లో 98, 11ఫోర్లు) తృటిలో సెంచరీ చేజార్చుకోగా, ఎమ్మా ల్యాంబ్(68)అర్ధసెంచరీతో ఆకట్టుకుంది. క్రాంతి దూకుడుతో 8 పరుగులకే ఓపెనర్లు అమీ జోన్స్ (4), బ్యూమాంట్ (2) వికెట్లను కోల్పోయిన ఇంగ్లండ్‌ను సీవర్, ల్యాంబ్ ఆదుకున్నారు. వీరిద్దరు మూడో వికెట్‌కు 162 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే 25 పరుగుల తేడాతో వీరు ఔట్ కావడంతో ఇంగ్లండ్ వికెట్ల పతనం మొదలైంది. అంతకముందు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ (102) సెంచరీతో టీమ్‌ఇండియా 50 ఓవర్లలో 318–5 స్కోరు చేసింది. కౌర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు సిరీస్ కూడా దక్కింది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310